ఆమె గుండెగదిలో
మనను పొరల్లో
రహస్యంగా పెరిగే
అంకురం ఏమిటి?

య.సి.శివ శంకరశాస్త్రి కథ

# తీరిన కోరిక

కాలం కడువేగంగా పరుగెదుతోంది.

పెళ్ళయిన తర్వాత ఎనిమిది కేలండర్లు గోడ దిగిపోయినా పుల్లటి మామిడి కాయలు కొరుక్కుతినాలనిగాని, చింతపండు చప్పరించాలనే కోరికగాని కలిగే అవకాశం లేకపోవడంతో భావన మదిని చోటుచేసుకున్న అసంతృప్తికి అంతులేకుండా పోయింది. సర్వం పోగొట్టుకున్న దానిలా ఎప్పుడూ దిగాలుగా వుండేది.

"భావనా! మాటా మంతీ లేకుండా ఎప్పుడూ మౌనంగా వుండటం నాకేం నచ్చటంలేదు. ఇంతకీ నీ మనసులో వున్నదేదో చెబితేగా తెలిసేది?" బెడ్‌రూంలో తన నరసన చేరుండి కూడా ముద్దూ ముచ్చట లేకుండా గమ్మున అటు తిరిగి ముడుచుకుపడుకున్న భార్యామణిని దగ్గరికి లాక్కుంటూ అన్నాడు రఘునందన్.

"...."

"మాటడవా?... ఇదిగో నీ మౌనానికి గల అసలు కారణం చెప్పకపోతే నన్ను చంపుకు తిన్నట్టే చూడు" నిలదీసినంతగా అనేశాడు.

విషయం చెవిన పడేసిందీసారి.

"నిజంగా నీవెంత అమాయకురాలివోయ్! పిల్లలు కల్గటమనేది మన చేతిలో వుందా చెప్పు?"

"ఆడదానిగా నా మనోవేదన మీకేం తెలుస్తుందండీ!' కనుకొలుకుల్లో నీళ్ళు తెరలుగా కదుల్తాండగా వేదన వ్యక్తం చేసింది భావన.

"పెళ్ళయిన ప్రతి స్త్రీ కూడా మాతృస్థానాన్ని కోరుకుంటుందన్న సత్యం నాకు




తెలియందేమీ కాదు. కాకపోతే ఇప్పటికే బాగా ఆలస్యమయిపోయిందన్న విషయాన్ని మాత్రం వొప్పుకుంటాను. ఇప్పుడిక అదంతా ఎందుగ్గాని నువ్వు సరే నంటే రేపో ఎల్లుండో స్వాతి నర్సింగ్ హోం కెళ్దాం. అక్కడ నాకు బాగా పరిచయమున్న ఓ డాక్టరున్నాడు. అతనితో కలిసి మాట్లాడి గైనకాలజిస్ట్‌ని సంప్రదిద్దాం. ఒక వేళ

సికిందరాబాద్‌లోని కీస్ గర్ల్స్ హైస్కూల్‌లో జరిగిన వన్‌డే వర్క్‌షాప్‌నకు నేను కూడా ఓ సభ్యుడిగా హాజరయ్యాను. నిజం చెప్పాలంటే దాన్ని వన్‌డే వర్క్‌షాప్ అనటంకన్నా వర్ధమాన రచయిత అనే ప్రతివాడికీ చక్కని సూచనలతోపాటు తగు మెలకువలు బోధించిన శిక్షణా శిబిరం అనటం సముచితంగా వుంటుందేమోననిపించింది.

వర్క్‌షాప్‌లో అందించిన విలువైన సలహాలను గుర్తుంచుకుని మంచి కథలు వ్రాసి ఓ మంచి రచయితగా పేరు తెచ్చుకోగలనన్న ధ్యేయంతో మంచి కథా వస్తువుతో 'తీరిన కోరిక'అనే కథకు శ్రీకారం చుట్టాను.

ఇట్లు వన్‌డే వర్క్‌షాప్ జ్ఞాపకాలతో

—యం.సి. శివశంకరశాస్త్రి

ట్రీట్‌మెంట్ వగైరాలు చేయించుకోవాలంటే అదెంత కాస్ట్లీ అయినా సరే చేయించుకుందాం... సరేనా?" ఓదార్పుగా చెప్పాడు.

సరేనన్నట్టు తలూపింది.

ఆ వెంటనే భర్త కౌగిట్లో బందీ.

***

"హల్లో మిస్టర్ రఘూ! హవార్‌యూ?" రఘునందన్‌కి బాగా పరిచయస్థుడైన డాక్టర్ ప్రసాద్ విష్ చేశాడు.

ఫైన్ డాక్టర్! థాంక్యూ"

"ఇలా వచ్చారేం?"

ముందుగా భార్యని అతనికి పరిచయం చేసి అటుపై విషయం వివరించాడు రఘునందన్.

"ఆల్‌రైట్! అలాగే చేయించండి. ఇక్కడ పనిచేస్తూన్న గైనకాలజిస్ట్‌కి చాలా మంచి పేరుంది. కావాలంటే నేను కూడా ఆవిడతో మాట్లాడుతాను" చెప్పి తన రూంలోకి వెళ్ళిపోయాడు డాక్టర్ ప్రసాద్.

అనంతరం ఓ పదిహేను నిముషాల్లో గైనకాలజిస్ట్ రాగానే రూమ్‌లోకెళ్ళి ఆవిణ్ణి సంప్రదించారు.

అవసరమనుకున్న పరీక్షలన్నీ జరిగిపోయాయి.

తదుపరి రెండ్రోజులు తర్వాత రిపోర్ట్ కోసం వెళ్ళారు.

"సీ మిస్టర్ రఘునందన్!

ఫాల్టంతా మీలోనే వున్నట్టు తేలింది"

"అంటే... ఈవిడ...!"

"షీ ఈజ్ ఆల్‌రైట్. ఆమెలో ఏ మాత్రం లోపంలేదు" రిపోర్టు చేతికందిస్తూ చెప్పింది గైనకాలజిస్ట్.

"అయితే మాకిక పిల్లలయ్యే మార్గం

లేదంటారా?''

"ఎందుకు లేదూ... వుంది"

"ఆపరేషనా? లేక ట్రీట్‌మెంట్ ఏదైనా వుందంటారా??"

"రెండూ కాదు. పిల్లలు కావాలంటే పర పురుషుడి వీర్యంతో గర్భోత్పత్తి చేయించుకోవచ్చు. ఒక వేళ అది వీలుపడదూ అంటే ఎవర్నయినా దత్తత చేసుకోవటం మంచిది"

భార్యాభర్తలిద్దరూ ఒకరి ముఖాలొకరు చూసుకున్నారు.

"ఫర్వాలేదు. తీరిగ్గా మాట్లాడుకుని నిర్ణయం తీసుకోండి" గైనకాలజిస్ట్ అంది. ఆ వెంటనే శెలవు తీసుకొని వెళ్ళిపోయారు రఘునందన్ దంపతులు.

***

వారం రోజుల తర్వాత ఓ మధ్యాహ్న వేళ డాక్టర్ ప్రసాద్ ఇంట తీరిగ్గా కూచుని ఏదో మెడికల్ మాగ్‌జైన్ తిరగేస్తుండగా పక్కనే వున్న టెలిఫోన్ మ్రోగింది.

"హల్లో! డాక్టర్ ప్రసాద్ స్పీకింగ్! ఎవరు కావాలండీ?' రిసీవ్ చేసుకొని అడిగాడు. శ్రావ్యంగా అటునుంచి వినిపిస్తున్న ఆ గొంతుక పరిచయమైనదిగానే వుంది. కాని ఎవరైందీ గుర్తుకు రావడంలేదు. ఎవరై వుంటారా అని ఆలోచిస్తూండగానే "నేనండీ మీ స్నేహితుడు రఘునందన్‌గారి భార్య భావనను. గుర్తుపట్టలేదా?" పరిచయ వాక్యాలన్నీ ఆమె వల్లించేసిందటునుంచి. విషయం అడిగాడు డాక్టర్ ప్రసాద్.

గైనకాలజిస్ట్ ఇచ్చిన రిపోర్టు గురించి వివరించి "డాక్టర్ గారూ! విత్ యువర్ పర్మిషన్ మిమ్మల్ని ఒకసారి పర్సనల్‌గా కలవాలండీ"

"ఆ మాట్లాడేదేదో ఫోన్లో ఇప్పుడే మాట్లాండి. అయామ్ ఫ్రీ నౌ"

"ఫోన్లో ఒకటి రెండు నిముషాల్లో తెమిలే మాటలు కావు. మీ కభ్యంతరం లేకపోతే మీ ఇంటికొచ్చి మాట్లాడాలి" అట్నుంచి బదులు.



## బోర్ లేదు!

"ఫామిలీతో పూర్తి కాలాన్ని గడిపి, సంతృప్తిని, సుఖాన్ని పొందాలనుకుంటున్నా" అంటున్నాడు అమితాబ్. అంత బిజీగా ఒక్కసారిగా సినిమాలు మానేసి ఖాళీ అయిపోతే బోర్ అన్పించదా? "లేదు. మేకప్‌లు, షూటింగ్‌లు వుంటేనే నాకు బోర్" అంటూ ఖచ్చితంగా చెప్పేస్తున్నాడు అమితాబ్! ఈ మాట ఎన్నాళ్లో చూద్దాం!

—స్టార్

రెప్పపాటు కాలమాలోచించి "సరే రేపు సాయంత్రం నాల్గింటికి రండి" చెప్పాడు. డాక్టర్ ప్రసాద్ మస్తిష్కంలో ఏవేవో ప్రశ్నలుత్పన్నమయ్యాయి. ఆ రోజంతా అదే ఆలోచన.

చెప్పినట్టుగా మరురోజు సాయంత్రం నాల్గింటికి డాక్టర్ గారింటికెళ్ళింది భావన. సాదరంగా లోనికాహ్వానించాడు. అలా సోఫాలో తీరిగ్గా కూచుని టీపాయ్ మీద వున్న వీక్లీ అందుకుని డాక్టర్ గారి ముఖంలోకి చూస్తూ డాక్టర్ గారూ కార్యం తప్పక నెరువేరుస్తారనే నమ్మకంతోటే మీ దగ్గరికొచ్చానండీ" వ్యక్తం చేస్తూ అంది.


ఇంతకీ మీ ప్రాబ్లమ్ ఏంటో చెబితే సాయం చేయగలనో లేదో చెప్పగలను" గైనకాలజిస్ట్ ఇచ్చిన రిపోర్టు ఆయనకందిస్తూ ఆపరేషన్‌తోగాని, ట్రీట్‌మెంట్‌తోగాని ఫలితముండదని చెప్పటంతో చివరికో నిర్ణయానికొచ్చాం. ముఖ్యంగా పరపురుషుడి వీర్యం ద్వారా సంతానోత్పత్తి పసేమిరా నాకిష్టంలేదు. ఇక మిగిలిందల్లా దత్తు స్వీకారం. మా బంధువర్గంలో ఇందుకు తగిన వాళ్ళెవ్వరూ లేరు. కనుక మీకు తెలిసిన ఏదేని అనాథ శరణాలయం నుంచైనా సరే ఓ మంచి కుర్రాణ్ణి చూపించారంటే వాడే మా కొడుకని పెంచుకుంటాం" మాటలు చెబుతూన్నంతసేపూ ఆమె గొంతు జీరపట్టుతూనే వుంది.

"రెండేళ్ళ క్రితం మీలాగే ఓ జంట తమకో కుర్రాణ్ణి చూపెట్టమంటే చాచాజీ అనాథ శరణాలయం నుంచి ఓ అబ్బాయిని వాళ్ళకిప్పించాను"

"మీరా అనాథశరణాలయానికెందుకెళ్తాంటారు డాక్టర్?"... అడిగానని మరోలా అనుకోకండి"

"తల్లిదండ్రుల లాలన, పాలన, వాత్సల్య మమకారాలకు నోచుకోని అనాథ పిల్లలకు నేనక్కడ ఫ్రీగా ట్రీట్‌మెంట్ చేస్తుంటాను. ఆ పరిచయం తోటే పెంచుకునేందుకై పిల్లలు కావాలని ఎవరైనా అడిగితే నాకు

## సహజం!



నింపాదిగా చెప్పాడు ఫొటోగ్రాఫర్ "అమ్మా! మీరు మీ శ్రీవారి చేతిలో చేయివేస్తే ఫొటో సహజంగా ఉంటుంది."

"కాదు. ఆ చేయి నా జేబులో వేస్తే మరింత సహజంగా ఉంటుంది" తక్కున చెప్పాడు భర్త.

— ఎస్. మోహనహరి (నల్లగొండ)

చేతనైనంత సాయం చేస్తూంటాను డాక్టర్ అన్నాడు.

"మాక్కూడా అలాగే ఓ మంచి కుర్రాణ్ణి చూపెట్టారంటే మీ మేలు జన్మలో మరువలేము" అర్థించినంతగా వు న్నాయి భావన మాటలు.


"అయితే రేపు పదిహేనవ నేనక్కడికె ళ్ళాలి. అదే రోజు మీరు కూడా మీ వారిని తీసికొని నాకూడా వచ్చారంటే మీరు కోరుకున్న అబ్బాయిని ఇంటికి తీసుకొచ్చుకు ందురుగాని"

థాంక్స్ చెప్పి సంతోషంగా ఇంటికెళ్ళిపో యింది భావన.

***

చెప్పినట్టుగా పదిహేనవ తారీఖున రఘు నందన్, భావనలిద్దరూ డాక్టర్ గారితో కలిసి అనాథ శరణాలయానికెళ్ళారు. అక్కడ ఆడుతూ పాడుతూ తిరగాడుతున్న ఒకొక్క కుర్రాణ్ణే పరీక్షగా చూస్తూ "డాక్టర్ గారూ! అదిగో ఆ తెల్ల చొక్కా, ఖాకీ ప్యాంటు వేసుకుని ఇటుకేసే వస్తున్న అబ్బాయి వివరాలేమైనా మీకు తెలుసాండీ?" భావన అడిగింది కుర్రాణ్ణి చూసి.

"పేరు రవికిరణ్. దాదాపు పదేళ్ళ క్రితం నేను నందివర్గంలో పనిచేసే రోజుల్లో ఒకనాడు డ్యూటీ ముగించుకుని ఇంటికొస్తు ండగా ఓ నలభయ్యేళ్ళావిడ తన పదిహేడేళ్ళ కూతుర్ని వెంట పెట్టుకుని వచ్చి అమ్మాయి కడుపున పెరుగుతూన్న పాపఫలాన్ని తీయిం చి కుటుంబ పరువు, మర్యాదలు కాపాడితే మీరడిగినంత ఇచ్చుకుంటానంటూ విపరీత ంగా ప్రాధేయపడింది. అప్పటికే కడుపున ఊపిరి పోసుకున్న ఆ పిండాన్ని పిండివేయ ఇష్టంలేక అతి కష్టం మీద వాళ్ళ అమ్మను ఒప్పించి తెలిసిన వారింట ఆ అమ్మాయిను ంచి కాన్పు చేయించాక పంపాను. ఆ అమ్మాయికి పుట్టిన బిడ్డడే వీడు. పిదుగండీ బాబూ!" భావన ప్రశ్నకు సమాధానంగా



వివరాలు చెప్పాడు డాక్టర్ ప్రసాద్.

ఆ అబ్బాయిని మాకిప్పించండంటూ భార్యాభర్తలిద్దరూ ఏక కంఠంగా డాక్టర్ ప్రసాద్‌తో చెప్పుకోగా శరణాలయం ద్వారా అబ్బాయిని స్వంతం చేసుకునేందుకై కావలసిన ఫార్మాలిటీసన్నీ పూర్తి చేసి ఆ వెంటనే బాబును తమస్వంతం చేసుకునేసి డాక్టరుకు థాంక్స్‌చెప్పి ఇంటికెళ్ళేందుకై కారెక్కారు.

రఘునందన్ కారు డ్రైవ్ చేస్తున్నాడు.

"బాబూ! అంత చివరగా కూచున్నావేం ... ఇలా దగ్గరికి రామ్మా!" ఆమె కూచున్న వెనకాల సీట్లోనే అటు చివరగా కూచున్న రవికిరణ్‌ని లాలనగా పిలిచింది భావన.

బిడియంగా ఆమె వేపు కొంచెం జరిగాడు.

"ఈ రోజు నుంచీ నేను మీ అమ్మనైపోయాను. అమ్మ దగ్గర చనువుగా వుండాలి. తెలిసిందా?" అంది భావన. సరేనన్నట్టు తలూపాడు కుర్రాడు.

"మరికనేం ఇలా దగ్గరికిరా"

అక్కున చేరాడీసారి.

"బాబూ! బంగరు బుజ్జివి కదూ— నన్నోసారి అమ్మా అని పిలువమ్మా!"

వినపడీ వినపడనట్టు పిలిచాడు.

"ఏదీ... మరోసారి పిలు" ఆనందంగా అంది.

"అమ్మా!" మనసారా పిలిచాడీసారి.

అంతే— భావన మనసు పరవశించి ఆనందం కట్టలు తెంచుకుంది.

"బాబూ! కమ్మనైన ఈ పిలుపు కోసమే ప్రతిఇల్లాలు బాధపడుతుంది. ఇంతకాలంగా ఈ తల్లి మనసు కూడా ఇందుకోసమే పరితపించింది. ఒక్కసారిగా కుర్రాణ్ణి తన ఎదకు హత్తుకుంటూ నేటితో నా జన్మ ధన్యమయింది నాన్నా!" ఆనందాశ్రువులు జాలువారుతుండగా గతమంతా కళ్ళముందు కదులుతూంటే ...హృదయం రహస్యంగా స్పందించింది. 'భగవాన్! పదేళ్ళ క్రితం వీణ్ణి కన్నతల్లిగా... ఆ డాక్టరు నన్ను గుర్తుపట్టకపోవడం.. నా అదృష్టం!..

---



## తండ్రి ప్రేమ

"నన్ను సినిమాలో హీరోయిన్ వేయాలని పట్టుపట్టింది మా అమ్మేకానీ, నాన్నగార్కి అసలు ఇష్టమేలేదు. నేను లావుగా బొద్దుగా వుంటేనే ఆయనకిష్టం. నేను సన్నబడితే ఆయనెంత దిగులుపడేవారో! ఆయనకి నేనంటే ఎంతో ప్రేమ" అంటూ తండ్రిని గుర్తు చేసుకొని బాధపడ్తోంది శ్రీదేవి.

—స్టార్